కదిలేనీడలు

[కథ]

శ్రీ బాలగంగాధర తిలక్

'చీకటి' అన్నాడతను.

'అవును' అంది ఆమె.

ఇద్దరూ రోడ్డుమలుపు తిరిగారు. ఇప్పుడు వచ్చినరోడ్డు మరీ చెడ్డదిగా వుంది. ఈ వైపూ ఆవైపూ మేడలవరుస అనిశ్శబ్దంలోనూ, చీకటిలోనూ, ఆలోచన లేని మనస్సులా బారులు తీర్చివున్నాయి. మధ్యమధ్య పలయంగా నీడలు కల్పిస్తూ, మెల్లకన్నులలా వున్నాయి బ్లాకౌట్ చేయబడిన విద్యుద్దీపాలు. ఒక్కొక్కచోట షెల్టర్లూ, సగంతీయబడిన గోతులూ, కంకరగుట్టలూ కూడా వున్నాయి.

'ఇలా ఎక్కడికి?' అంది ఆమె. తల వైకి ఎత్తకపుడు చెవిలోలకు మెరిసింది.

'ఎక్కడికేమిటి?' అన్నాడతను. అతని చేయి జేబులోనికి పోయింది. కాని తిరిగీ తీసివేశాడు.

'ఒక్కొక్కసారి చీకటి బాగానే వుంటుంది.'

'అవును.' అంది ఆమె.

'మీకు యింగ్లీషు వచ్చునా?'

'ఆఁ!' అంది ఆమె.

'మీ ఆయన్న ఏంచదివాడు?' అన్నాడతను, మరొకవైపు పుణ్జిచూస్తూ.

'బి. యే.'

'మిమ్మల్ని వదలి యెలా వెళ్లాడు?'

'లేకపోతే ఏం చెయ్యమంటారు?'

'మీకు బాధగా లేదూ?'

'ఎందుకు వుండాలి?' అంది ఆమె.

'అంతే, అంతే,' అన్నాడతను. దేనికో సేమో, తిరిగీ అతని చెయ్యి జేబులోనికి పోనిచ్చి తిరిగీ తీసివేశాడు.

'ఈరోడ్డు చాలాపాడుగు' ఏంతోచక, యిలా అన్నాడు.

'అవును.'

ఇంతలోకే మెరిసే టార్చితో ఒకకారు వచ్చి వాళ్లపక్కనుంచే పోయింది. ఆమె తప్పుకోవటంలో అతనికి తగిలింది. అతను తెలీకుండానే అప్రయత్నంగా ఆమెకు తగలబోయాడు. కాని ఆమె యింతలో దూరంగా తొలగింది.

'ఏమిటిది?' అని ఆమె కారుని ప్రశ్నిస్తూ అడిగింది.

'లారీ—మిలటరీవాళ్లది.'

'యుద్ధం వస్తుందా?'

'ఏమో' అన్నాడతను.

ఒక మిణుగురు ఆమెముంగురులకి తగిలి జెల్లిపోయింది. గేటువెనుకాల కుక్క పిల్లని చూసి మొరగబోయి మానివేసింది. ప్రక్కనే రోడ్డుమీద పడుకున్న ముసలిది కలవచ్చి కాబోలు కలవరించింది.

'మీ రేమిటీ ఆలోచిస్తున్నారు?' అన్నాడతను.

'ఏమీ లేదు'

'ఏమీ లేదూ?'

'ఏమీ లేదు.' ఆమె స్ఫుటంగా అంది.

అతని కాశ్చర్యం వేసింది. ఏమీ లేకపోవటం అంటే? లారీలూ, షెల్టర్లూ, విమానాలూ, పత్రికలూ, హిట్లరూ, ఎ. ఆర్. పి, ఆమె, తానూ-అన్నీ అందరూ వుంటే ఏమీ లేకపోవటం యేమిటి? తెలివిగా తనంతట తనే కనురెప్పలమధ్య నవ్వుకొన్నాడు. ఒకసారి జేబులోనికి చెయ్యి పోనిచ్చి, తీసివేశాడు.

'మీ ఆయన ఎక్కడున్నాడు?'

'యీజిప్టులో.'

'పాపం!'

'ఏం?' అంది ఆమె.

'ఎందుకు సైన్యంలో చేరాడు?'

'ఎందుకా—మీ రెందుకు చేరారూ?'

'నేను యీదేశంలో వుంటానుగా.'

'అయితే నేం?'

'ఎందుకు చేరానా!' అతను ఆలోచిస్తూ ట్రాముబద్దీలకేసి చూశాడు. అవి పొడుగ్గా సాగి ఎక్కడో చీకట్లో కలసిపోయాయి. 'ఎందు కేమిటీ? యమ్మే ప్యాసయినాను. ఉద్యోగమూ లేదు, డబ్బూలేదు. నాభార్య కూడా చనిపోయింది. ఏం తోచలేదు. అందుకే సైన్యంలో చేరాను.' ఏదో ఆలోచిస్తూ అలాగే అతను నుంచునిపోయాడు.

ఆమె నాలుగడుగులు ముందుకు వేసి, వెనక్కి తిరిగి 'ఆగిపోయారేం?' అంది.

'మర్చిపోయ్యాను.' అని శ్రాపు సవరించుకొని బయల్దేరాడు.

'మీ భార్య యెందుకు పోయిందీ?' ఆమె అడిగింది.

'నన్ను ప్రేమించీ—'

ఆమె వింతగా చూసింది. అతను కంగారుగా తల తిప్పుకున్నాడు.

'ఎప్పు డయింది మీ పెళ్లి?' అంది ఆమె.

'మేం పెళ్లిచేసుకోలేదు.' అన్నాడతను.

'అంటే?'

'ఆమె చదువుకుంటూ నాతో వచ్చేసింది. నాగపూరు వెళ్లిపోయాం. అక్కడ సత్యాగ్రహంలో పాల్గొన్నాము. మమ్మల్ని జైలులో పెట్టారు.'

'తర్వాత?'

'జైలులో మలేరియా వచ్చింది యిద్దరికీ. మమ్మల్ని వదలిపెట్టారు. నాకు మలేరియా దానంతట అదే కుదిరింది. ఆమెకు కుదరలేదు మందు లేక.'

'మందు ఎందుకు లేదు?'

'డబ్బులేక—' అతను నుంచెమీద చెయ్యి పెట్టి రాచుకొన్నాడు. ఆమె అర్థనిమీలితంగా వచ్చే ఒక ఆలోచనని తల్చుకుని భయపడి 'అబ్బా!' అంది.

'ఏం' అన్నాడతను.

'ఏమీ లేదు.' అంది ఆమె

అతనికి తిరిగీ ఆశ్చర్యంవేసింది. తెలీని బాధా, కొంటరితనమూ, యుద్ధమూ, యీ జిప్టు, మలేరియా-యిన్నివుంటే లేకపోవటం ఏమిటి?

ఆకాశంమీద ఆర్ద్రానక్షత్రంమీద ఒక లేతమబ్బు కప్పుకొనివుంది. ప్రక్క సందులో ఒక ఆంగ్లో యిండియన్ యువతీ యువకుడూ బూట్సులు చప్పుడు చేసుకుంటూ వెళ్లుతున్నారు.

'మీకు వెల్సు 'Things to come' చదివారా?'

'నాకు వెల్సు అంటే అయిష్టం.'

'అందులో Walking dicease వచ్చిందిట యుద్ధంమూలాన్ని. మనకీ ఆ జబ్బు వచ్చిందేమో? అతను నవ్వుదామని ప్రయత్నించి దానికి బదులుగా దగ్గాడు.

'మా మేనమామ క్షయమూలాన్ని చనిపోయాడు.' అంది ఆమె.

'మంచిపని చేశాడు.' అన్నాడతను. తిరిగీ యిలా అన్నాడు.

'మీ రెందుకు నర్సుగా చేరారూ?'

'ఆయన యుద్ధంలోకి వెళ్లారా, మరి నేనేం చెయ్యను? ట్యూషన్లు చెప్పమన్నారు

'బాగానే వుంది.'

'కాని చెప్పలేదు.'

'ఏం?'

'నా కసహ్యం.'

'తర్వాత?'

'నర్సుగా చేరాను ఒక హాస్పిటల్లో.'

'మరి.'

'ఒక రోగి వచ్చాడు.'

'ఎవరూ?.'

'ఒకరూ. అతనంటే యిష్టం కలిగింది.'

'అంటే?'

'బాధపడుతూన్న అతనికీ బాధపడే రోజు లున్నాయని తెలిసిన నాకూ ఒక వాత్సల్యం ఏర్పడింది.'

'మీకు తెలుగు బాగా వచ్చునే!'

'అవును. పరీక్షల్లో పోయేది ఎప్పుడూ.'

'నర్సుపని ఎందుకు మానేశారూ?'

'ఆ రోగి పోయాడు. తిరిగీ ఆ హాస్పిటలులో వుండలేకపోయాను.'

'మరి ఎందుకు సైన్యానికి నర్సుగా చేరారూ?'

'కొన్నాళ్లు యీజిప్టుదగ్గరనుంచి ఉత్తరాలు వచ్చాయి. ఆ తర్వాత రాలేదు.

'ఆహా!'

'తర్వాత అతని భుజంలోంచి గుండు దూసుకు పోయిం దని వార్త వచ్చింది.'

'పాపం!' అతను అప్రయత్నంగా ఆమె చేతిని తన చేతిలోనికి తీసుకున్నాడు.

'బ్రతికి వున్నాడో లేదో తెలియదు.' ఆమె నుదుటిమీద పడే ముంగురుల్ని వణకే చేతితో సవరించుకుంది. 'అప్పటినుంచీ సంక్షోభంగా వుండేది మనస్సు. నేనూ కలకత్తా వచ్చి యీ సైన్యదళాలకి నర్సుగా చేరాను.'

'ఇక్కడ శాంతిగా వుందా?'

'లోని కంగారుని అణచివేస్తోంది ఈ యుద్ధ సంక్షోభం. ఒక్కొక్కసారి యీ సోల్జర్లలోనూ ఆయన ఉన్నాడా అని పిస్తుంది.' అతనికేమనాలో తోచలేదు. 'చీకటి బావుంటుంది.' అన్నాడు. జేబులో చెయ్యి పెట్టి తీసివేశాడు. ఇద్దరూ రోడ్డు చివరకి వచ్చారు. దూరంగా పెద్ద మైదానంలో చిరుకాంతిలో డేరాలు కనపడ్డాయి. ఒక పన్నని గొంతుక పాడుతూన్నట్టు వినబడుతోంది. మైదానంలో యిక్కడా అక్కడా ఒకరిద్దరు కూర్చున్నారు.

'ఏమిటదీ?' అంది ఆమె.

'బర్మానుంచి వచ్చినవాళ్ల క్యాంపు.'

'వెళదామా?'

'ఊఁ!'

ఇద్దరూ ఆ డేరాలవైపు నడవసాగారు. అంతరాత్రివేళ కొందరు డేరాలకి దూరంగా కూర్చుని ఉన్నారు. కొన్నిచోట్ల ఒక స్త్రీ పురుషుడూన్నూ. మెల్లగా వీచే గాలిలో వాళ్ల గుసగుసలు వినబడుతున్నాయి డేరా సందులలోంచి వెలుగు పన్నగా పాకి, యినుకమీదపడి మెరుస్తోంది.

'వీళ్లు భార్యాభర్తలా?' అంది ఆమె.

'అవచ్చును, ఏం చెప్పగలం?' అన్నాడతను.

డేరాలు సమీపించారు. కొందరు పోలీసులు కనులు సగం తెరచి నిద్రపోతున్నారు. డేరాలకు కొలనిమూలంలో షెల్టర్లున్నాయి. డేరాలలో పెట్టెలూ, సామానులూ, పేర్చబడి వున్నాయి. క్రింద చాపలమీద అనేకులు పురుషులూ, స్త్రీలూ, బాలురూ పడుకొని వున్నారు.

'ఎంతమందో!' అంది ఆమె.

'ప్రతీ పట్టణంలోనూ వున్నారు.' అన్నాడతను.

ఒక చంటిపిల్ల 'కారు' మంది. ఏడుస్తూ ప్రక్కకి దొర్లి మరొకరి వొళ్లోకి జెల్లింది అతను విసుక్కుంటూ ఆపిల్లని తోసివేశాడు. ఆపిల్ల గట్టిగా యేడవటం మొదలుపెట్టింది. ఇంతలోకే ఒక వృద్ధుడు లేచి, ఆపిల్లను ఎత్తుకొని, ఓదారుస్తున్నాడు. ఆమె అడిగింది. 'తల్లి లేదూ?' ఆవృద్ధుడికి అర్థమవలేదు తిరిగీ ఆమె యింగ్లీషులో అడిగింది. ఆవృద్ధుడు అతికష్టంమీద మాటలు పోగు చేసుకుంటూ యిలా చెప్పాడు. ఆపిల్ల తన కూతురుకూతు రనీ, తన కూతురు ఆస్పాసు పరిహద్దు దగ్గర ప్రసవించి చనిపోయిందనీన్ని! తిరిగీ ఆగి యిలా అన్నాడు 'దీనికి పాలు లేవు. ఏం చెయ్యను! ఇది చచ్చిపోయినా బావుండును.'

ఆమె జాలిగా చూసింది. ఇద్దరూ తిరిగీ డేరాలు దాటి బయలుదేరారు.

'నాకు జాలివేసింది.' అంది ఆమె.

'ఏం' అన్నాడతను.

'ఆపిల్ల నెత్తుకోవా లనిపించింది. కాని అసహ్యంగా వుంది, ఎముకలూ నాడులూ పైకి వచ్చి—' ఆమె వెనక్కి తిరిగి చూసింది.

ఆమెకి యామయ్యాడో తెలియని భర్త యీజిప్టులో యిలాగే యిసుకలో సైనిక సమూహంతో నడుస్తున్నాడు గదా అని భావించుకుంది. ఒకసారి పమిట చెట్టో సవరించుకుంది. ఎదురుగా ఒక యిరవై ఏళ్ల యువకుడూ, యిరవైనాలుగేళ్ల యువతీ వస్తున్నారు; మసకనిడురలో నడుస్తూన్నట్టు. ఆయువతి పీళ్లని నిదానించి చూసి 'బామా' అని ఒక్కపరుగున వచ్చి పీళ్లని చూసి, సూతాత్తుగా ఆగి, పకపకా నవ్వటం ప్రారంభించింది.

ఆయువకుడు బర్మావాళ్ల ఏదో భాషలో ఏదో అన్నాడు.

'ఎందుకు నవ్వుతావు?' అన్నాడు యింగ్లీషులో అతను.

'మిమ్మల్ని 'బామా' అనుకుంది. కాని మీరు 'కారు' అన్నాడు ఆయువకుడు. ఆ యువతి ఏదో అంది. ఆమెనిద్ర లేనికళ్లు బరువుగా నవ్వాయి.

'ఆమె ఎవరని- ఈమె అడుగుతోంది.' అన్నాడాయువకుడు తనతో ఉన్న స్త్రీని చూపి.

'ఎవ రేమిటీ-ఎవరూ కారు.' అన్నాడతను. ఆగి 'నీ పేరు' అన్నాడు.

'లిక్‌టంగ్.' అన్నాడు యువకుడు. 'ఈరాత్రి యిలా ఎందుకు వచ్చారు. మీరూ క్యాంపులో వుంటారా?'

'కాదు. మా దేశం యిది. మిలిటరీలో పనిచేస్తున్నాం.' అన్నాడతను.

ఆమాటలు ఆ భాషలోకి అనువదించి యువతితో చెప్పాడు లిక్‌టంగ్.

'ఈమె పేరు 'ఆమా' అని కనతో ఉన్న స్త్రీని పరిచయం చేశాడు.

ఆమావాళ్ల భాషలో అంది. 'ఈరాత్రి వీళ్లెందుకు తిరుగుతున్నారు మనలాగా?'

లిక్‌టంగ్ చిరునవ్వుని లావుపాటి పెదవుల మధ్య నొక్కిపెట్టి 'కూర్చుందామా' అన్నాడు. కొద్దిగా ప్రక్కకి వెళ్లి నలుగురూ కూర్చున్నారు. ఆ యువతి ఏదో నూట్లాడుతూ పకాలున నవ్వుకొంది. అతను అన్నాడు. 'ఆమె మీ అక్కయ్యా యేమిటి' లిక్‌టంగ్ పల్లికిలించి 'కాదు కాదు. నాకన్న ఆమా నాలుగేళ్లు పెద్ద అయినా యిప్పుడు భార్యలాంటిది.'

అతను అప్రయత్నంగా ఆమెకేసి చూశాడు. ఆమె లిక్‌టంగ్ వైపు చూసింది. అతను జేబులో చెయ్యి పెట్టి తీసివేశాడు. ఆమె అడిగింది. 'మీరు' 'ఆమాని వివాహమాడలేదూ.'

'ఊహుఁ!' అది కాదన్నట్టుగా తల వూపాడు లిక్‌టంగ్. 'ఈమె నా స్నేహితుని భార్య. ఒకపిల్లవాడుకూడా వుండేవాడు. యుద్ధంలో ఎవరిమట్టుకు వాళ్లు చెల్లాచెదరైపోయారు. కలకత్తాలో మేం యిద్దరమూ కలుసుకొన్నాము. ఎప్పుడూ విచారిస్తూ దినులుగా వుండేవాళ్లం. మా యిద్దరికీ యిష్టమయింది. కష్టాలన్నీ మరచిపోగలుగుతాం యీ కాస్తనేపూ!'

'ఏంచేస్తూన్నారు మీరు?' అన్నాడతను.

'ఉద్యోగం చేసేవాణ్ణి వోవర్‌సీర్‌గా.' అన్నాడు లిక్‌టంగ్.

ఆమా అక్కణ్ణుంచి లేచి అల్లరిగా గాలిలో యెగిరే మిణుగురల్ని పట్టుకునేందుకు ప్రయత్నం చేస్తూంది. ఆమె నిట్టూర్చింది. అతను చేతిలోకి యిసుక తీసుకుని కొద్దికొద్దిగా కిందపోస్తూ యిలా అన్నాడు. 'నువ్వు ఆమాకంటె చిన్నవాడివి.'

'అవచ్చును.' అన్నాడు లిక్‌టంగ్ క్రాపులోనికి చేతులు పోనిచ్చి. అతను ఆమెకేసి చూశాడు. ఆమె కనుకుపాట్లు పడుతూంది. అతను వీపుమీద తట్టి ఆమెను లేపాడు. ఆమె కళ్లు తెరచి, చనువుగా నవ్వి 'నిద్ర వచ్చింది- చిత్రంగా!' అంది.

'ఏదేనా ఉద్యోగం చేయరాదూ?' అన్నాడతను లిక్‌టంగుతో.

'అదే ఆలోచిస్తున్నాను. నేనూ మిలటరీలో చేరుదా మనుకుంటున్నాను.' అన్నాడు లిక్‌టంగు.

'మరి ఆమా' అంది ఆమె.

లిక్‌టంగ్ ప్రేమగా ఆమావైపు చూశాడు. 'అవును, యేడుస్తుంది. అయితేనేం, యీడేరాలలో సర్దిగ్గా తిండిలేకుండా ఎన్నాళ్లు వుండగలం? నేను లేకపోతే యింకొక మంచి వాణ్ణి స్నేహం చేసుకుంటుంది. యుద్ధం వచ్చాక ఏం చేస్తాను. ఒకరిమీద ఒకరు ఆధారపడకపోతే బ్రతకటమే కష్టమవుతుంది. ఎప్పుడేమయిందీ తెలియదు. అందుకనే కష్టాలన్నీ మరచిపోయే స్నేహం కావాలి.' లిక్‌టంగ్ గొంతుకలో కందిరీగ దూరినట్లు స్వరం విషాదంగా పలికింది 'ఏదీ నా ఆమా? అల్లరిపిల్ల' దూరంగా వెళ్లిపోయింది. నేనూ వెళ్తాను' అంటూ లిక్‌టంగ్ లేచాడు. అతను లేచాడు. ఆమె లేచింది.

నిశ్శబ్దంగా యిద్దరూ ముందుకు నడిచి వెళుతున్నారు. పోలీసు యీల దూరంగా వినబడింది. తూర్పున నక్షత్రంమీద కప్పుకున్న మబ్బుపింజెలు పింజెలుగా విడిపోయింది. ఇద్దరూ వెనక్కి తిరిగిచూశారు, దూరంగా ఆమా లిక్‌టంగ్ కాగిళ్లలో వున్నారు. ఇద్దరూ యిసుకప్రదేశందాటి, ఎత్తుగా వున్న ఒక దిబ్బవద్దకు వచ్చారు. కొన్ని తాడిచెట్లు యిక్కడా అక్కడా వున్నాయి.

'ఇలా కూర్చుందాం.' అతను అన్నాడు.

'ఊఁ!' అంది ఆమె.

ఆ దిబ్బమీద యిద్దరూ కూర్చున్నారు. ఆకాశంమీద చంద్రుడు వదలిన పువ్వులేపలా వున్నాడు. ఇద్దరి నీడలూ వెనక్కి పొడుగ్గా సాచుకొని వున్నాయి.

'లిక్‌టంగ్ చిత్రమైనవాడు.'

'ఔను!'

'అవును' అంది ఆమె.

'మరీ...'

'ఏమిటి' అంటామె.

'ఏదో చెప్పబోయి మరిచిపోయాను!' అన్నాడతను. జేబులోనికి చెయ్యిపోనిచ్చి తిరిగీ తీసివేశాడు.

ఆమె వింతగా చూసింది అతనికేసి. అతను నిశ్చలంగా శూన్యంకేసి చూస్తున్నాడు తాటిచెట్టుపక్కనుంచి ఒక ముంగిస పరగెత్తుకు వెళ్లింది. గుడ్డివెన్నెలలో పట్టణపు మేడలకొసలు మెరుస్తున్నాయి. దూరంగా డేరాల నీడలు యిసుకలో మెత్తగా పరచుకుంది. గాలి కదుల్తో నిశ్శబ్దం కనలుతూంది. అతను నవ్వాడు. ఆమె ముంగురులు సవరించుకుంటూ 'ఏం' అంది.

'ఏముందీ, ఎందుకోవచ్చింది, ఏడుపులాంటినవ్వు.' అన్నాడతను చెయ్యిజేబులోనికి పోనిచ్చి తిరిగీ తీసివేశాడు. గంభీరంగా మారిపోయాడు. పళ్లు పటపట కొరుకుతూ 'యుద్ధం, యుద్ధం' అన్నాడు.

ఆమె మాట్లాడలేదు. అతను ఆమెకేసి చూశాడు. ఆమె కళ్లమ్మట నీటిచుక్కలు రాలుతున్నాయి. అతను తెల్లబోయాడు. జాలి అతని మొహంలో ప్రసరించింది. 'ఎందుకు, ఎందుకు ఏడుస్తున్నావూ?' అన్నాడు. ఆమెజవాబు యివ్వలేదు. అతను ఆమె దగ్గరగాజరిగి ఆమెతలనీ, చెక్కిళ్లనీనిమిరాడు. ఆమె వొరిగి, అతని వక్షంమీద శిరస్సుని అన్చింది. అతను ఆమె పెదవుల్ని మూర్చుపెట్టుకున్నాడు. ఇద్దరూ ఒకరిప్రక్కగా ఒకరు ఒరిగిపడుకున్నారు.

'రేపు ఆఫీసు వస్తాడు పరీక్షచేసేందుకు.'

'అవును' అందిఆమె.

'ఇక్కడ బావుందికదూ, ప్రేమకలలు వచ్చేనిద్రకన్న—' అన్నాడతను. అతను తిరిగీ చెయ్యి జేబులోనికి పోనిచ్చి తీసివేశాడు.

'ఎందుకూ యిందాకటినుంచీ జేబు తిడుముకుంటున్నారూ!' అంది ఆమె, అతని జుట్టులోకి వేళ్లని పోనిస్తూ.

అతను నవ్వాడు. 'సిగరెట్లకోసం-లేదన్న మాట మరిచిపోతూంటాను!'

మధ్యమధ్య ఏవో చప్పుళ్లకి తప్ప ఆ పట్టణం అంతా నిశ్శబ్దంలో ముడుచుకుని వుంది. అరుణ్ణిన్నెలలో ఆనగరమూ, జనమూ పెద్ద నీడలులా పరచుకొని వున్నాయి.

★ అల్లీసు లాంపు ★

నొకాదళమునకు చెందిన సైనికులు "అల్లీసు లాంపు" లో వెనకనున్న సైనికులు సంజ్ఞలు చేయుట యిందు కానవచ్చును. ఏదేశము వైపైనను దాడి చేయునపుడు యిటువంటి సైనికులు ముందుగ శత్రుదేశాలలోదిగి వెనుకనున్న సైనికులకు సంజ్ఞలు చేయుదురు.

గ్రహస్థితి

రవి, బుధ, శుక్రులు (మేషం), కుజుడు (11 నుండి కటకం), గురువు (కటకం), శని (మిథునం), చంద్రుడు (తుల, వృశ్చిక, ధనుర్మకరములు), 11 బుధశుక్రులు (ఏకాంశ స్థితి)

ధరలు

(గ్రహబలపీక్షణముల ననుసరించి వ్రాయబడినవి. కేవలము అనుసరణీయములుకావు.)

పట్టు, ప్రత్తి, (జారిల్లా) నూలు

పట్టు కొద్దివారలతో నిలిచియుండును. ప్రత్తి కొంత మందముగా నుండును. స్పెక్యులేషన్ (జారిల్లా) ఈవారంలో మానడం ఉత్తమం. నూలూ వస్త్రాలకు 10 నుండి కొంత గిరాకి హెచ్చుతుంది.

వెండి - బంగారాలు

చలామణి అంత ప్రోత్సాహకరంకాదు.

వాటాలు

చలామణి అస్థిరముగా నుండును. రబ్బరువాటాలు కొని దాచుట లాభకరము.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొల్లుధాన్యములు (వరి మొ॥) కొంత ధరతగ్గును. పప్పులు నిలిచియుండును. నూనెలూ, వేరుశనగ మొ॥ (నూనె పప్పులు) కొంత మాంద్యము పొందును. మసాలావస్తువులు తీవ్రముగ నుండును.

శుభముహూర్తములు

11-తేదీ గురువారం 8-30 గంటలకు ప్రయాణానికీ, ఉద్యోగానికీ, అర్జీ పెట్టుకొనుటకూ, శుభప్రస్తావనలకూ అనుకూలం.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో 11 నుండి లగ్నాధిపతి నీచ మిత్రక్షేత్ర చారం రాహువునకు అభిముఖంగా జరగడంచేత కుటుంబ, ఆర్థిక, పరిష్కారాదుల్లో జాగ్రత్త అవసరం. ప్రయాణం 8 తర్వాత మంచిఫలితం ఇవ్వదు. ఉద్యోగ నాకరీల్లో పై అధికారులకు మీపైన సదభిప్రాయం కొంత తగ్గవచ్చు. వ్యాపారం యథాతథంగా ఉంటుంది. 13 శుభవార్త.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో ముఖ్యరంగా లన్నింటిలో కూడా 10 వరకూ పరిస్థితుల్లో చిక్కువ మార్పు లుండవు. 14 నుండి రవిచారంవల్ల కొంత అనుకూలత కలిగే సూచన లున్నవి. శుక్రుడు రవిసంబంధం లేకుండా వ్యయంలో ఉండడంచేత ఆర్థికంగా కొంత స్తిమితం కలిగిస్తాడు. కుజచలనంవల్ల 10 నుండి పరిష్కారాదుల్లో కొంత అనుకూలత కలుగుతుంది. ప్రయాణం, నూతన యత్నం 10 వరకు లాభకరం 12 అనారోగ్యం.

మిథునం (మృగశిర 3,4 పాదాలు, ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 10 నుండి రవిచారం అంత ప్రోత్సాహకరం కాదు. కండ్లు మంటగా ఉండడం, పరుషవాక్కులూ, కార్యక్రమంలో శ్రద్ధ లేకపోవడం కలుగుతుంది. ముఖ్యపరిష్కారాలు ఈ వారాంతంలోపుగానే ముగించుకోవడం అవసరం. కోర్టు వ్యవహారాతీలకూ, కొత్తపెట్టుబడులకూ కొంత మేలుగా ఉంటుంది. అయినవారితో అభిప్రాయభేదాలు కలుగుతవి. ప్రయాణం 12 తర్వాత వద్దు.

కర్కాటకం (పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ప్రస్తుతం మీకు పరీక్షాసమయం. రాహు సంబంధంవల్ల గురుస్థితి లాభించకపోవడం కాకుండా 10 నుండి కుజచారంకూడా మీ మార్గాన్ని కంటకయుతం కావిస్తుంది.

ఈవారంలో గొప్పమార్పు లేమీ ఉండవు. ప్రయాణం, పరిష్కారాలు 11 నుండి లాభిస్తవి. మిత్రులూ, సమాజం ఆనందం కలిగిస్తారు. ఆర్థికచింతకు ఆటంకాలు కలుగుతవి. కార్యక్రమంలో బద్ధకం ఏర్పడుతుంది. 12 శుభవార్త. 13 విందుభోజనం.

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

మేనెల 7వ తే. మొ॥ 13వ తేదీవరకు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాంతర్దశల ననుసరించి ఫలితములు మారనగును గాన పరదుప్రమాణములుగ నెంచరాదు.]

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో కొంత శ్రద్ధా పట్టుదలగా చూపందే కార్యక్రమం పూర్తి కాదు. యత్నకార్యాలకు ఏదో ఆటంకాలు కలుగుతవి. వృత్తివ్యాపారాల్లో స్తిమితం ఏర్పడుతుంది. ప్రయాణంవారాంతంలో కానిసాగదు. 9.10 తేదీల్లో శ్రమ, అనారోగ్యం, 11.12 తేదీల్లో మనోజాగరూకత, అయినవారితో అభిప్రాయభేదం కలగవచ్చు. 7 8 శుభవార్త, ప్రయత్నలాభం.

కన్య (ఉత్తర 2, 3, 4, పాదాలు, హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో లగ్నానికి 10 తర్వాత కుజవీక్షణం తగ్గడంచేత మీపరిస్థితుల్లో కొంత అనుకూలమార్పులు కలుగుతవి. పరిష్కారాల్లో సౌలభ్యం కలుగుతుంది. ప్రయాణం 8 తర్వాత అనుకూలంకాదు. ఆర్థికంగా ప్రయత్నఫలితం పైవారంకాని అందదు. అట్లని ఉపేక్షచేయకండి. శుభకార్యాలకైడబ్బు ఖర్చు అవుతుంది. 9 10 శుభవార్త. 12 వృథా శ్రమ.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, పాదాలు)

ఈ వారంలో కుజుడు లగ్న, శుక్రుల మధ్య చేరడంవల్ల 10 నుండి భార్యకు అనారోగ్యం, వృత్తి ఉద్యోగ ఉద్యమాల్లో మనస్సు నిలవకపోవడం, వ్యాపారాదుల్లో పొరపాట్లూ కలుగుతవి. ప్రయాణం 7-8 తేదీల్లో తప్ప జరగదు. ముఖ్యపరిష్కారాలుఆపండి ఆర్థికంగా లోపం ఏమీ కలుగదు. కళోపాసనా, రచనా ఆనందం కలిగించగలవు 11. 12 శుభవార్త, వృత్తిలాభం.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో లగ్నాధిపతి పంచమాధిపతితో భాగ్యంలో చేరడం ప్రోత్సాహకరం. ఆర్థికంగా ప్రయత్నాలు సఫలం అవుతవి. ఉద్యోగంలో అధికారులకు మీ సహాయం అవసరం అవుతుంది. ప్రయాణం, నూతనయత్నం 9, 10 తేదీల్లో లాభకరం. ముఖ్య పరిష్కారాలు ప్రస్తుతం ఆపండి. శుభప్రస్తావనలు కలుసరవి. మిత్రులతో సరదాగా కాలం గడుపుతారు.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం.)

ఈవారంలో పంచమ వ్యయాధిపతి కుజుడు లగ్నాధిపతితో అష్టమంలో ప్రవేశిస్తాడు. అందుచేత ఉత్తరోత్తరా మనస్తాపం కలిగేసూచన లున్నవి. సప్తమంలో శని వ్యాపారంలో మాంద్యం కలిగిస్తాడు. జాగ్రత్త అవసరం. భాగ్యరాజ్యాధిపతుల పంచమచారం ఉద్యోగంలోగౌరవాధిక్యమునూ, పైవారి అభిమానాన్నీ కలిగిస్తుంది. ప్రయాణం 12 తర్వాత వద్దు.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

ఈ వారంలో పరిస్థితులు ఇంచుమించు క్రిందటిలాగే యుంటవి. ఉద్యోగ వ్యాపారాదుల్లో బాధ్యతా, శ్రమ హెచ్చుతుంది. గొంతులో నసగా, కండ్లు మంటగా ఉండడం కలుగవచ్చు. ప్రయాణప్రయత్నం సెరవేరడంకష్టం. స్థిరాస్తిపరిష్కారాలు, నూతనయత్నం 10 వరకు అనుకూలించవు. 9. 10 శుభవార్త, బంధుదర్శనం.

కుంభం (ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వభాద్ర 1, 2, 3 పాదాలు)

నిజంగా అల్పసంతోషులు మీరు. భావసంచలనానికి లోపడడంవల్ల మీశ్రమ ప్రకటనకు రాదు. శ్రమకు తగినఫలితం లేదని కూడా విచారించరు.

ఈవారంలో ఆర్థికకోణం (పన్నురాజ్యాలు) బలంగా ఉండడంచేతా ఉపచయంలో శుభబలం మీపరిస్థితుల్లో కొంతస్తిమితం కలిగిస్తుంది. ప్రయాణం అనుకున్నట్లు సాగదు. ఉద్యోగవృద్ధి యత్నాలు 10 తర్వాత అనుకూల మవుతవి. 11. 12 శుభవార్త.

మీనం (పూర్వభాద్ర 4 పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ఈవారంలో 10 నుండి భాగ్యరాజ్యాధిపతులు పంచమంలో ఉంటారు. కాని వీరిరువురికీ మధ్య రాహు వుండడం అంత శుభసంస్కారంకాదు. ఎంతోపట్టుదలనైపుణ్యం మీపందే వృత్తి, ఉద్యమ ఉద్యోగాదుల్లో లాభం కలగదు. కుటుంబంలో శుభవృద్ధి కలుగుతుంది. బిడ్డల ఆరోగ్య విషయమై కొంత శ్రద్ధ చూపాలసియుంటుంది. 11.12 శుభవార్త. తృప్తి.

సరియగు మార్గముగా పండ్లను తోము

కొనుటకు యేమీ ఖర్చు లేదు!

పండ్లు తోముకొనుటకు సరియగు మార్గము

కూడదు

పండ్లపై గీతలు పడునట్టి చూర్ణములను ఉపయోగించ కూడదు. ఇవి పండ్ల యొక్క పటుత్వము తగ్గుటకు కారణమై అపాయకరమైన పుడుగులను పుట్టించును.

మంచిది

గిబ్బు డెంటిఫ్రిస్ క్రిమి నాశన శక్తియు మృదుత్వమును కలిగి యుండుటచే బాల మంచిది. పండ్లను తెల్లగాను, నోటిని శుభ్రముగాను, ఆరోగ్యముగాను సువాసన కలిగి నదిగాను చేయుచున్నది.

నెలకు అణా మాత్రమే ఖర్చు!

నెలకు ఒక అణా ఖర్చుతో గిబ్బు డెంటిఫ్రిస్ పండ్లను తెల్లగాను, నోటిని శుభ్రముగాను చేయును. 500 సార్లు పండ్లు తోముకొనుటకు కావలసినది యీ చక్కని భరిణలో వుంచబడినది.

Gibbs Dentifrice

ఉపయోగించుట సులభము

GD-6-111 TL

D. & W. GIBBS LTD., LONDON, ENGLAND

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు:—మున్కంపైల్ బిల్డింగ్స్, నెం. 9 లాల్‌బజారు, కలకత్తా.

బ్రాంచి ఆఫీసు: